13 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 164 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే

## ఢిల్లీ పేలుళ్లపై ముమ్మర దర్యాప్తు

కనిపించకుండా పోయిన కశ్మీర్ డాక్టర్

డా. నిసార్ ఉల్ హసన్ కోసం ముమ్మర గాలింపు



**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):** ఢిల్లీ పేలుళ్ల అనంతరం ఓ కశ్మీరీ డాక్టర్ కనిపించకుండా పోవడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు డా. నిసార్ ఉల్ హసన్‌ను 2023లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది. అయితే,

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

- తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
- మృతులకు మంత్రివర్గం సంతాపం
- ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):** దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ

# యుద్ధప్రాతిపదికన మేడారం అభివృద్ధి పనులు

- మేడారంలో మంత్రుల పర్యటన
- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పనుల పూర్తికి చర్యలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

*మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.*





**తాడ్వాయి మండలం వెలుతురు నవంబర్ 12:** శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు



**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో

## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ



**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):** సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా

### రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ నిరంతరం ఉండేలా

## ప్లాన్ ఆఫ్ యాక్షన్ కఠినతరం

- ఎన్ఫోర్స్ మెంట్ కోసం జిల్లా స్థాయిలో 33 బృందాలు , రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పెనాల్టీ తో పాటు ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు
- రోడ్ సేఫ్టీ మంత్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి..
- మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత
- రవాణా శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:** రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పై కఠినచర్యలు తీసుకొనేందుకు రవాణా శాఖ లో నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను రూపొందించింది. ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయడానికి సచివాలయంలో



## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి



స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి


అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా

మాజీప్రధాని షేక్ హసీనా వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):** ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను

## వరంగల్ నిజాం పాలనపై సమాచార శాఖ అధికారి బుక్

కన్నెకంటి కాఫీ టేబుల్ ఆవిష్కరించిన సిఎస్



**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):** సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన కాఫీ టేబుల్ బుక్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం ఆవిష్కరించారు. డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక

## కేబినేట్ సమావేశం 15కు వాయిదా

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):** బుధవారంజరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు



**నల్లగొండ,నవంబర్12( వెలుతురు):** తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత

## నమో అంటే.. నాయుడు, మోదీల కలయిక

వికసిత భారత్ విజన్ మేరకు నడుస్తున్నాం

అందుకే పెట్టుబుడులు వస్తున్నాయి

ఢిల్లీలో మీడియతో మంత్రి లోకేశ్



## తమది పేదల ప్రభుత్వం.. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం..

### దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు

### జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు




**అన్నమయ్య, నవంబర్12 (వెలుతురు):** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

రాయలసీమ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ నజీర్



## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపా÷-టగ్గ÷ంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

## వరంగల్ నిజాం పాలనపై సమాచార శాఖ అధికారి బుక్

కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అసఫ్‌జాహిల హయాంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్ కేంద్రం గా పాలనను చేసిన సుబేదారుల వివరాలు వారి చరిత్రతో కూడిన ఈ కాఫి టేబుల్ బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగపడుతుందని సి.ఎస్ అన్నారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ ను వెలువరించడం అభినందనీయమని సి.ఎస్ ప్రశంసించారు. వరంగల్ అంటే... కాకతీయుల పాలన, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మదికి వస్తాయి. అయితే, వరంగల్ నగరంలో అడుగు పెట్టగానే కాజిపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన అద్భుతమైన భవనాలు, కాజిపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకమైన ఇంటింటికి తాగునీరందించే ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ఎన్నో ఉన్నాయి. వీటితోపాటు వరంగల్ కేంద్రంగా వరంగల్ సుబాహ్ గా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని కొన్నిప్రాంతాలు ఉండేవి. ఈ వరంగల్ సుబేదారులుగా ఎవరెవరు ఉన్నారు. వారి ప్రత్యేకతలేమిటి, ఈ విషయమై కొన్ని అరుదైన, విశేషాలతోకూడిన సమాచారంతో పాటు నిజాం నిర్మిత హెరిటేజ్ కట్టడాల ఫోటోలతో కలిపి ఈ కాఫి టేబుల్ బుక్ ఉంటుంది. ఈ పుస్తకం చరిత్ర అధ్యయన వేత్తలు, విద్యార్థులు, చరిత్రపై ఆసక్తి ఉన్న వారికి ఉపయోగపడుతుంది.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్యం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

**కర్నూలు,నవంబర్12( వెలుతురు):**

విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని ఏపీ గవర్న్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యంగా సాంకేతికంగా, విజ్ఞానపరంగా జరుగుతున్న అభివృద్ధివైపు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్నాతకోత్సవంలో అధికంగా బాలికలే బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని, బాలురు కూడా అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతికవైపు దూసుకుపోతున్న తరుణంలో వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యుద్ధప్రాతిపదికన మేడారం అభివృద్ధి పనులు



అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హెూటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్న వాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక



సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ధేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

## రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ నిరంతరం ఉండేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ కఠినతరం

రవాణా శాఖ ముఖ్య అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 బృందాలు ,రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రతి రోజు విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా ఆ రోజు చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుండి సమాచారం తెలపనున్నారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు , బస్సులు మినరల్ ట్రాన్స్పోర్ట్ లో సాండ్ ,ఫ్లైయాష్ , స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ , వాహనాల ఫిట్నెస్ , పొల్యూషన్ , చలానాలు పై ఈ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీలు చేయనున్నాయి. వాటికి అదనపు పెనాల్టీ తో పాటు వాహనాల సీజ్ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఒక్కో బృందంలో డిటిసి ఎంవీఐ , ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉండనున్నారు. గత నెలల్లో రద్దు చెక్ పోస్ట్ లో పని చేసిన సిబ్బందిని కూడా ఎన్ఫోర్స్మెంట్ లో చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు , వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లపై వేధింపులకు గురి చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ మార్గదర్శకాల్లో ప్రధానంగా జెటిసి (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాల నుండి MVI /AMVIలను నెలవారీ రొటేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీ చేయడానికి ఈ స్క్వాడ్‌ను ఉపయోగిస్తారు. జెటిసి-హైదరాబాద్ మరియు డిటిసిలు ప్రభుత్వ సెలవు దినాలతో సహా అన్ని సమయాల్లో కనీసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రోడ్డుపై ఉండే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించేలా చూసుకోవాలి. హైదరాబాద్‌లోని జెటిసి ,రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ , సంగారెడ్డి డీటీసీ లు ప్రతి వారం కనీసం రెండుసార్లు అంతర్-రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ (సీసీ) బస్సులపై తనిఖీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ముఖ్యంగా భారీ వస్తువుల వాహనాలు, బస్సులు ఎల్లప్పుడూ సీజ్ చేయబడతాయి.ఓవర్ స్పీడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఓవర్‌లోడ్ గూడ్స్ వాహనాలను ఎల్లప్పుడూ సీజ్ చేయాలి.ముఖ్యంగా సిసి బస్సులు, బహుళ ఈ-చలాన్లు/విసిఆర్‌లు ఉన్న భారీ వస్తువుల వాహనాలను స్వాధీనం చేసుకుంటారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరిగే వాహనాలు, ముఖ్యంగా భారీ, మధ్య తరహా వస్తువుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు మరియు విద్యా సంస్థ బస్సులు సీజ్ చేయబడతాయి. వస్తువుల వాహనాలలో ఓవర్‌లోడింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోవాలి .అదనపు లోడ్‌ను ఆఫ్‌లోడ్ చేయకుండా అనుమతించకూడదు. సంబంధిత అధికారులు ప్రారంభ పాయింట్ల వద్దనే ఓవర్‌లోడింగ్ ముప్పును అరికట్టడానికి అమలు ప్రణాళిక వేయాలి. మైనింగ్ విభాగానికి ఓవర్‌లోడ్ వాహనాల వివరాలను కూడా తెలియజేస్తుంది. టిప్పర్ లు ,ఓపెన్ ట్రాలీ వాహనాలు వస్తువులు వాహనాలు దుమ్ము దులిపకుండా టార్పాలిన్‌తో సరిగ్గా కప్పబడనీ వాహనాలపై చర్యలు సీసీ బస్సులలో సీట్ల మార్పు, అత్యవసర నిష్క్రమణను నిరోధించడం వంటి అనధికార మార్పులు చేస్తే చర్యలు తీసుకోవాలి.ఫిట్‌నెస్ గడువు ముగిసిన %జు×దీ%ల జాబితాను సేకరించి, రోడ్లపై తిరుగుతున్నట్లు కనిపిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలి. గత వారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల పై తీసుకున్న చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. వారం రోజుల వ్యవధిలో 2576 వాహనాల పై కేసులు నమోదు చేశారు. ఇందులో ఓవర్ లోడ్ తో వెళ్తున్న 352 లారీలు , 43 బస్సుల పై కేసులు నమోదు చేశారు.. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ లు వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ సిబ్బందికి ప్రతి 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇవ్వాలి. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేలా కార్యాచరణ తీసుకోవాలి. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలనీ ఆదేశించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇన్నోవేటివ్ కార్యక్రమాలు రూపొందించాలని పేర్కొన్నారు. చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు ప్రమాద బాధితులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పై అవగాహన కల్పించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి , జెటిసి లు రమేష్ , చంద్రశేఖర్ , శివలింగయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

## శ్రీశైలం బ్యాక్ వాటర్లో చేప పిల్లలను వదిలిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**సోమశిల వెలుతురు నవంబర్ 12:** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం సోమవారం జిల్లాలోని సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వంద శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు.

## శాఖల ప్రధాన కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**- సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:**



రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, సహకారాలు, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు బుధవారం తన పరిధిలోని శాఖల ప్రధాన కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన HACA, సీడ్ సర్టిఫికేషన్ కార్పొరేషన్, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ , టెక్స్టైల్స్ ప్రధాన కార్యాలయాలను సందర్శించారు. తనిఖీల సందర్భంగా సమయానికి హాజరుకాని కొంతమంది అధికారులపై మంత్రి గారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పొరుగుసేవల సిబ్బంది సమయపాలన పాటిస్తుండగా, రెగ్యులర్ ఉద్యోగులలో ముఖ్యంగా జనరల్ మేనేజర్, మేనేజర్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలనను కఠినంగా అమలు చేయాలని, విధులపట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని మంత్రి గారు హెచ్చరించారు. సమయానికి విధులకు హాజరుకాని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల కమిషనర్లు, ఎండీలకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతస్థాయి అధికారులు నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## రేఖ బోయలపల్లి ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీర్వదిస్తూ కాంగ్రెస్ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలను ప్రశంసించారు



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:** తన పుట్టినరోజు సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి ఆశీర్వాదాలు అందుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి. ఈ సందర్భంగా రేఖ బోయలపల్లి ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీర్వదిస్తూ కాంగ్రెస్ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలను ప్రశంసించారు. రేఖ బోయలపల్లి కూడా తమ నాయకత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ మహిళా సాధికారత కోసం తాను మరింత కృషి చేస్తానని అన్నారు.

## సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ దంపతుల ఆశీర్వాదాలు తీసుకున్న రేఖ బోయలపల్లి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:**



తన పుట్టినరోజు సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి మా సీనియర్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ దంపతుల కలసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా వారు రేఖ బోయలపల్లి కి సుదీర్ఘ ఆయుష్షు, ఆరోగ్యం, మరియు భవిష్యత్తులో మరింత రాజకీయ విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

# రైతులు తొందరపడి ధాన్యం ప్రైవేట్ లో అమ్ముకోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందడంతో పాటు, బోనస్ ని పొందాలని విజ్ఞప్తి
- తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం ఆలస్యమైంది
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించాను
- చర్లపల్లి వరి కొనుగోలు కేంద్రం సందర్శన సందర్భంగా రైతులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ వెలుతురు నవంబర్ 12:** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం ఆలస్యమైందని, అందువల్ల రైతులు తొందరపడి ప్రైవేట్ లో అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి దాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, హమాలీలతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గడచిన 20 రోజులు వర్షానికి తడవడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయని, దానివల్ల ధాన్యం కొనుగోలు ఆలస్యమైందని, అయితే ప్రస్తుతం పరిస్థితులు బాగున్నందున ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగానే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షించి ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. అయితే రైతులు తొందరపడి ప్రైవేట్ లో ధాన్యం అమ్మవద్దని, రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందడంతో పాటు, బోనస్ ని పొందాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసేందుకు రాత్రి, పగలు కష్టపడి పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గం లో బ్రాహ్మణ వెల్లేముల తో పాటు, కాలువలు పూర్తి అయితే చుట్టుపక్కల ఉన్న చర్లపల్లి, మర్రిగూడెం ,అన్నేపర్తి, కంచనపల్లి చెరువులను నింపుతామని, తద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, చుట్టుపక్కల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణకు 17 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా దీనిని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. తన హాయంలోనే తీసుకువచ్చిన ఎస్ఎల్బిసి టన్నెల్ దురదృష్టకర సంఘటన వల్ల కూలిపోవడంతో పనులు ఆగిపోయాయని, అయితే తిరిగి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా మాగ్నెటిక్ సర్వేను ప్రారంభించడం జరిగిందని, రెండు సంవత్సరాలలో ఎస్-ఎల్ బి సి టన్నెల్ పూర్తయితే ప్రతి సంవత్సరం 2 పంటలకు సాగునీరు అందుతుందని, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డి.ఎస్.ఓ వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

## దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎంపీ గేడెం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్






**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 12:** దేశ ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. "మై భారత్" ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ లో నిర్వహించిన యూనిటీ మార్చ్ లో పాల్గొన్నారు. ఈ






సందర్భంగా పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో యూనిటీ మార్చ్ ను ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యేలు జండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి పట్టణ పురవీధుల గుండా ఈ యూనిటీ మార్చ్ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పని ఇప్పుడు దేశమంతా తల ఎత్తుకునేలా చేసిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు దేశమునుగడ ఎలా ఉంటుందోనని ప్రపంచ దేశాలు చూస్తున్న క్రమంలో అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషి తో ఇప్పుడు ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్రగామిగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , నాయకులు, రాకేష్.రవి. వేదవ్యాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర జ్యోతి కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని సందర్శించిన చిన్నారెడ్డి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:** హైదరాబాద్ లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని త్వరలో కలిసి విజ్ఞప్తి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. బుధవారం అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని చిన్నారెడ్డి సందర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన 1969 తొలి దశ, 2000 -14 మలి దశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమర జ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని చిన్నారెడ్డి తెలిపారు. అమర జ్యోతి కేంద్రాన్ని ప్రజల సందర్శనం కోసం వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంగణంలో భారీ సమావేశ మందిరం, క్యాంటీన్, విశాలమైన ప్రదేశం, ఎస్కాలెటర్స్ ఉండటాన్ని చిన్నారెడ్డి గమనించారు. అమర వీరుల స్మారక కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన ప్రముఖ శిల్పి ఎం. వీ. రమణా రెడ్డి అమర జ్యోతి ప్రాంగణాన్ని దగ్గర ఉండి చిన్నారెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు

**- రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:** సచివాలయంలో బుధవారం రోజున రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులను వారు లేవనెత్తిన సమస్యలకు సందేహాలను నివృత్తి చెయ్యాలని



ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వారితో మాట్లాడుతూ... మార్కెటింగ్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అన్ని చర్యలు తీసుకొంటుందని, కాని కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు లేకపోవడంతో పత్తి కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సోయాబిన్ లో కూడా రంగుమారిన పంటను కొనుగోలు చేయడానికి వీలుగా కేంద్రాన్ని కోరడం జరిగిందని, మొక్కజొన్న పంటను రాష్ట్రం స్వంత నిధులతో సేకరిస్తున్నదని, రైతుల నుండి విజప్తి రాగానే ఎకరానికి ఉన్న 18 క్వింటాళ్ల పరిమితిని పెంచి 25 క్వింటాళ్లకు పెంచడం జరిగిందని వివరించారు. స్వరాజ్య వేదిక ప్రతినిధులు ప్రస్తావించినట్లు, పంటనష్టం నివేదికలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఆ నివేదికలను గ్రామపంచాయతీలలో నోటిస్ బోర్డులలో ఉంచే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని, ఎక్కడైనా, ఎవరైనా రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే మరొకసారి వెళ్లి పంటలను పరిశీలించి నమోదు చేయాల్సిందిగా ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. మార్కెటింగ్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల వద్ద నుండి పంటల కొనుగోళ్లు చేసేవిధంగా అన్ని రకాల జాగ్రత్తలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వారికి మంత్రి తెలియాజేశారు.

# సంపాదకీయం.. ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద



సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

**- టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్**

**- పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్**

**న్యూఢిల్లీ,నవంబర్12(వెలుతురు):**




ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

## ఢిల్లీ పేలుడులో కీలక మలుపు

**- వెలుగులోకి వచ్చిన సిసి టివి దృశ్యాలు**

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**




ఢిల్లీ బాంబ్ పేలుడు యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. ప్రశాంతంగా ఉన్న దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కారు బ్లాస్ట్ అయింది. పెద్ద ఎత్తున విస్ఫోటనం జరగడంతో ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యారు. అక్కడికక్కడే కొందరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో పరుగులు తీశారు. తాజాగా బాంబ్ బ్లాస్ట్‌కు సంబంధించిన సిసి టివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్-1 సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇందులో హ్యుందాయ్ ఐ20 కారు ఒక్కసారిగా పేలిపోయింది. అధిక తీవ్రతతో కూడిన పేలుడు సంభవించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ పేలుడులో ఇప్పటి వరకు 12 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు తీవ్రంగా విచారణ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఫరీదాబాద్‌లో అరెస్టైన డాక్టర్ ముజమ్మిల్ నుంచి కీలక విషయాలను రాబట్టాయి. ఎర్రకోట దగ్గర జరిగిన దాడి దీపావళి నాడు ప్లాన్ చేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి. దీపావళి నాడు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో దాడి చేయాలని ప్లాన్ చేశామని.. అనంతరం ఆ ప్లాన్ రద్దు చేసుకున్నట్లుగా ముజమ్మిల్ దర్యాప్తు అధికారులకు చెప్పినట్లుగా సమాచారం. ఇక ఈ పఎ÷-లాన్‌ను జనవరి 26, 2026న అమలు చేయాలని ప్రణాళిక వేసుకున్నామని.. ఇందులో భాగంగానే ఎర్రకోట చుట్టు పక్కల ప్రాంతాలను గుర్తించినట్లుగా ముజమ్మిల్ పోలీసులకు తెలియజేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి.

## మా సోదరుడు అమయాకుడు

**- ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు**

**- డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**



దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆదివారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహమానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహియుద్దీన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికించారు. మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. నవంబర్ 5న బిజినెస్ డీల్ ఉందని చెప్పి ఇంట్లో నుంచి గుజరాత్ బయల్దేరాడు. 9వ తేదీన ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి రెసిన్ విషం తయారు చేసినట్లు నిఘా వర్గాల అనుమానించాయి. అందులో వాస్తవం ఏంటో మాకు తెలియదు. ఈ విషాన్ని మంచినీటి వ్యవస్థ, దేవాలయ ప్రసాద నీటిలో కలపాలని కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్తాన్ హ్యాండ్లర్ అబూ ఖదీజా నుంచి టెలిగ్రాంలో ఆదేశాలు అందినట్లు ఏటీఎస్ వారు కనుగొన్నట్లుగా తెలుస్తుంది. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదంతా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయినుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరపాలన్నాడు. మొహియుద్దీన్ 2007-2013 మధ్య చైనాలో మెడిసిన్ చదివాడు. 2021లో వివాహం అయింది. కొంతకాలం అమెరికాలో ఉద్యోగం చేశాడు. రాజేంద్రనగర్ అసద్ మంజిల్, పోర్ట్‌వ్యూ కాలనీలో నివాసం ఉంటున్నాం. వీరి స్వస్థలం ఖమ్మం. 20 ఏళ్లుగా కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది.

## వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

**- ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు**

**- విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి**

**న్యూఢిల్లీ, నవంబర్12( వెలుతురు):**

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ



నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

## హిందువులు తీవ్రవాదులా

**రాజన్న సిరిసిల్ల నవంబర్12( వెలుతురు):**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలికంగా భక్తుల దర్శనాలు నిలిపివేత పై బిజెపి నిరసన, ఆందోళనకు దిగింది. ఆలయ విస్తరణ పనులపై దేవాదాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సరైన క్లారిటీ ఇవ్వడం లేదని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేసారు. ఏడాదికాలంగా దేవాలయ విస్తరణ పై ఎపిసోడ్ నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేసారు. రాత్రికి రాత్రి పోలీస్ బందోబస్తు పెట్టి రేకులతో ఫెన్సింగ్ పెట్టి రాజన్న ఆలయాన్ని మూసివేయడంపై మండిపడ్డారు. హిందువులు ఉగ్రవాదులా, తీవ్రవాదులా అంటూ రామకృష్ణ ప్రశ్నించారు. సమ్మక్క జాతర సందర్భంగా వేములవాడ కు వచ్చే భక్తులకు ఆటంకాలు కలిగించకుండా దర్శనాలు కల్పించాలని డిమాండ్ చేసారు. గుడిలో దర్గాను తొలగిస్తారా లేదా స్పష్టం చేయాలి. దర్గాను తొలగిస్తేనే ఆలయ ఆవరణలోని కోటిలింగాలను ముట్టుకోవాలని అన్నారు.

## పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

**- అక్టోబర్29న కారును కొన్న డాక్టర్ నబీ**

**- గత 11 రోజులుగా అండర్ గ్రౌండ్‌లో కారు**

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**




దిల్లీ పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఎర్రకోటకు అతి సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ.. బ్లాస్ట్‌కు పది రోజుల ముందు కొనుగోలు చేశాడని దర్యాప్తు చేస్తున్న వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 29న దానిని కొనుగోలు చేసిన అతడు.. వెంటనే దానికి కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని, అప్పటినుంచి కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఫరీదాబాద్ పోలీసుల వాదన దీనికి భిన్నంగా ఉంది. కారు గత 10-11 రోజులుగా అక్కడలేదని వారు చెబుతున్నారు. ఇక కాలుష్య నియంత్రణ ధ్రువీకరణపత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, వరుసగా తన సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆందోళనకు గురైన ఉమర్ నవంబర్ 10న ఆ కారు తీసుకొని, దిల్లీ వైపు వెళ్లాడని ఆ వర్గాలు పేర్కొన్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయి. దీనిలో భాగంగా కారు యజమాని సల్మాన్‌ను గురుగ్రామ్‌లో ఇప్పటికే అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2014, మార్చి 18న సల్మాన్ పేరిట దీనిని కొనుగోలు చేశారు. తర్వాత అతడు దానిని దేవేంద్ర అనే వ్యక్తికి అమ్మేశాడు. అనంతరం సోనుకు.. అక్కడి నుంచి పుల్వామాకు చెందిన తారిక్ చేతికి చేరింది. ఈ వాహనం పలువురు చేతులు మారినా.. యాజమాన్య బదిలీకి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకపోవడం గమనార్హం. కొనుగోళ్లు, విక్రయాల సమయంలో నకిలీ పత్రాలను ఉపయోగించారని తెలుస్తోంది.

# చింతపట్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులు దళారులకు వరి ధాన్యం కొనుగోలు చేయవద్దు
- డిసిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య



**యాచారం వెలుతురు నవంబర్ 12:**
యాచారం మండలం చింతపట్ల గ్రామంలో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ఇస్తుంది సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది అన్నారు రైతు పండించే ప్రతి వడ్లపూ గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు వరి ధాన్యా న్ని దళారులకు కొనుగోలు చేసి మోసపోవద్దు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుని రారాజు చేయాలి అనే లక్ష్యంతో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు కార్యక్రమంలో బిఎన్ అర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి ఐకెపి అధికారులు డ్వాక్రా మహిళలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదిత రులు పాల్గొన్నారు

# ఇండియా క్రికెట్ జట్టుకి హైదరాబాద్ కుర్రోడు

- హైదరాబాద్ నుండి యువ క్రికెటర్ అండర్ 19 ఇండియా టీం లోకి ఎంట్రీ ఇచ్చాడు.




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
నాంపల్లి మల్లెపల్లికి చెందిన మహమ్మద్ మాలిక్ ను బీసీసీఐ అండర్ 19 ఏ టీమ్ లో అవకాశం కల్పించింది. ఇటీవల బిసిసిఐ నిర్వహించిన అండర్ 19 వినూ మాంకడ్ ట్రోఫీలో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ మాలిక్ టాప్ వికెట్ టెకర్ గా నిలవడంతో ,.. ఈ అవకాశం దక్కింది. దీనితో అతని తండ్రి మహ్మద్ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో లక్డికపుల్ లో మ్యాగ్నెట్ ఇన్ఫ్రా సంస్థ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి , టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఇండియన్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రేరణతో ప్రాక్టీస్ చేసి , అండర్ 19 టీమ్ కు సెలెక్ట్ అయినట్లు మహమ్మద్ మాలిక్ తెలిపారు. ఈ నెల 17న బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న సిరీస్ లో పాల్గొననున్నట్లు మాలిక్ అన్నారు. భవిష్యత్తులో ఇండియన్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించడం తన డ్రీమ్ అని... ఆ దిశగా తాను మెరుగైన ప్రదర్శన ఇస్తానని మాలిక్ స్పష్టం చేశారు. తాను కూడా క్రికెటర్ నేనని...ఇండియా టీం కి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మామ దబ్దుల్ సుభాన్ తెలిపారు. తాను కూడా క్రికెటర్ నేనని... ఇండియా టీం కి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనే నా లక్ష్యం

- పార్టీలకతీతంగా బీసీ ఉద్యమాన్ని నిర్మిస్తాం
- బీసీల ఆందోళనలకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం
- బీసీ జెఎసి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన జాజుల లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఉద్యమిస్తానని నూతనంగా ఎన్నికైన బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు నూతన బీసీ జేఏసీగా నియామకం అయిన లింగం గౌడ్ ను ఉస్మానియా యూనివర్సిటీలోని ఓయూ జెఏసికి సంబంధించినటువంటి విద్యార్థి ఉద్యమకారులు జేఏసీ నాయకులు ఆయా పార్టీల విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు కలిసి అభినందించారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఇలాంటి స్వార్థం లేకుండా కేవలం బీసీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి లింగంగౌడ్ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందనీయమన్నారు. బీసీ జేఏసీ కన్వీనర్ లింగం గౌడ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా బీసీ ఉద్యమాన్ని నిర్మిస్తానని బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని, బీసీల ఆందోళనకు మద్దతు ఇవ్వని పార్టీలకు తగిన బుద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల అంజిబాబు వలిగొండ నరసింహ గ్యార నరేష్ బూర శ్రీనివాస్ గౌడ్ పల్స ఆంజనేయులు రమేష్ నాయక్ గోదా రవీందర్ వీరబోయిన లింగయ్య యాదవ్ పొన్నం ముత్యం గౌడ్ హరీష్ గౌడ్ రవి కిరణ్ క్యాదాస్ రవి రాజు యాదవ్ లింగాల మహేష్ అంబేద్కర్ శ్యాం ప్రవీణ్ రమేశ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు


# స్కూలు బస్సులో మంటలు...తప్పిన ముప్పు

**మెదక్,నవంబర్12( వెలుతురు):**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో స్కూల్ బస్సు డ్రైవర్, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రామాయంపేటకు చెందిన అక్షర టెక్నో స్కూల్ బస్సు.. రోజు మాదిరిగానే విద్యార్థులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చింది. అనంతరం స్థానికంగా ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం వద్ద బస్సును పార్కింగ్ చేశాడు డ్రైవర్. కాసేపటికే షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ ÷ర్ సిబ్బందికి సమాచారం అందించాడు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. అగ్నికీలలు ఎగిసిపడ్డ సమయంలో బస్సులో విద్యార్థులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# రెడ్ లైట్ ఏరియాగా మారిన శ్రీశైలం హైవే

- పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హిజ్రాల ఆగడాలు...!
- అర్ధ నగ్నంగా రోడ్లపై నిలబడి అసభ్య ప్రవర్తనలు చేస్తున్న హిజ్రాలు
- సాయంత్రం 6.గంటలనుండి రాత్రి 11 గంటల వరకు రోడ్లపై హిజ్రల అర్ధనగ్న విన్యాసాలు
- ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యులతో వెళ్ళే వాహనదారులు
- గతంలో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చిన మారని వక్రబుద్ధి
- తక్షణమే పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని వాహన దారుల విజ్ఞప్తి





**మహేశ్వరం వెలుతురు రిపోర్టర్ (రాజేశ్వరి) నవంబర్ 12:**
రోజు రోజుకు పెరుగుతున్న హిజ్రాల ఆగడాలు.పహాడీ షరీఫ్ పోలీస్ పరిధిలో శ్రీశైలం వెళ్ళే ప్రధాన రహదారిపై ప్రతి రోజు సాయత్రం 6 కాగానే రోడ్లపై ప్రత్యక్షమౌతున్న హిజ్రాలు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రావిర్యాల గేటు నుండి మహేశ్వరం గేటు వరకు రోడ్లకు ఇరువైపుల అర్ధనగ్న దుస్తులు ధరించి వచ్చి పోయే వాహన దారులు ఇబ్బందులు పెడుతూ వాహనాలు ఆపకుంటే రాళ్ళతో కొడుతూ బయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రధాన రహదారిలో అలా అర్ధనగ్న దుస్తులు ధరించి అసభ్య ప్రవర్తనలు చేస్తూన్న వారిని చూస్తూ వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇలా రోడ్లపై అర్ధనగ్న దుస్తులు ధరించి వాహన దారులను, ప్రజలను ఇబ్బందులు పెడుతున్న హిజ్రాలపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

# ఇబ్రహీంపట్నం నుండి ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి పాదయాత్రగా వెళ్లిన జర్నలిస్టులు, శివ భక్తులు

- బుగ్గ రామలింగేశ్వర దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ముత్యాల మహేందర్, జర్నలిస్ట్ నాయకులు



**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 12:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి శ్రీ భవాని నాగలింగేశ్వర ఆలయం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తెలంగాణ దక్షిణ కాశీగా పేరు పొందిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం తలమానికంగా ఉన్న ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు 19 కిలోమీటర్ల మేర బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పాదయాత్ర చేసుకుంటూ బయలుదేరిన ఇబ్రహీంపట్నం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సంతోష్ కుమార్ సీనియర్ జర్నలిస్టులు చీమల కృష్ణ యాదవ్ సూరమోని బాబు సాగర్ హనుమంతు సుదర్శన్ చెనమోని గోపాల్ ముదిరాజ్ పానుగంటి నరేందర్, పంది బుగ్గ రాములు ఇబ్రహీంపట్నం స్థానికులు కాశమన్న నర్సింగ్ రావు మారోజు యాదగిరిచారి ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు సూరమోని బాబు సాగర్ చెనమోని గోపాల్ బీజేపీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ మాట్లాడుతూ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాముఖ్యతను విస్తరింప చేయాలని అ లాగే దేవాలయం అభివృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని కార్తీక మాసంలో 15 రోజులే కాకుండా నిత్యం దీప దీప నైవేద్యాలతో పూజలు జరిగేలా ఏర్పాటు చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదాద్రి చెరువుగట్టు కొమురవెల్లి ధర్మపురి కురుమూర్తి దేవాలయాల మాదిరిగానే శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి



దేవాలయం కూడా పేరుందాలని ఆకాంక్షిస్తూ లోక కళ్యాణం కాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేపట్టామని ఈ పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరింతగా బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ చరిత్ర ను దేవాలయాన్ని విస్తరింప చేయాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఈ పాదయాత్ర ఆదర్శంగా తీసుకొని ప్రతి హిందూ దేవాలయాలకు పాదయాత్ర నిర్వహించడం ద్వారా ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని అన్నారు దీప దుప నైవేద్యాలు లేని దేవాలయాలకు దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండ సురేఖ స్థానిక ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుని దేవాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ పాదయాత్ర చేస్తున్న భక్త బృందాన్ని సీతారాంపేట్ నోముల లింగంపల్లి మంచాల గ్రామాల యువకులు గ్రామస్తులు స్వాగతం పలికారు ఆరుట్ల గ్రామం తెలంగాణ చౌరస్తా రైస్ మిల్లు వద్ద ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ పాదయాత్ర చేసుకుంటూ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వస్తున్న శివభక్తులకు జర్నలిస్టులకు స్వాగతం పలికి శాలువలతో ఘనంగా సన్మానించారు అనంతరం బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి చేరుకున్న పాదయాత్ర చేసుకుంటూ వెళ్లిన శివ భక్తులకు బుగ్గ రామలింగేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించి బుగ్గ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ ఎన్నుదుల మహేష్ మార సురేష్ రావుల నాగరాజు పాండాల శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ నాయకుడు ఎండి అష్రఫ్ బుగ్గ రామ లింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు అనంగళ్ళ యాదయ్య వెదిరె రమణారెడ్డి ఎన్నుదులసురేష్ దాసరమోని రమేష్ ముదిరాజ్ మానిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# 22న రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల స్నాతకోత్సవం

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 12:**
మహిళా విద్యను ప్రోత్సహించేందుకు రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి హైదరాబాద్ మహిళా విద్యా సంఘంను స్థాపించారు. ఆ సంఘం ద్వారా ప్రస్తుతం మాడపాటి హనుమంతరావు హైస్కూల్, రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల, ఫార్మసీ కళాశాలలు కొనసాగుతున్నాయి. 1954లో అప్పటి ప్రధానమంత్రి పండిత్ జవహార్ లాల్ నెహ్రూ రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 1955లో భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు.






కళాశాలలో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్ ను 1959లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. 1965లో అప్పటి కేంద్రమంత్రి ఇందిరాగాంధి కళాశాల ప్రాంగణలో ఏర్పాటు చేసిన కొండా వెంకట రంగారెడ్డి విద్యార్థినుల హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. 2005లో జరిగిన కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు అప్పటి భారత రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం హాజరై విద్యార్థినులను ప్రోత్సహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు లక్షలాది మంది విద్యార్థినీలకు ఉన్నత విద్యను అందిస్తూ జాతీయ స్థాయిలో 150 నుంచి 300 మధ్యలో ర్యాంకుల్లో కొనసాగుతూ కళాశాల అదర్శవంతంగా నిలుస్తోంది. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 14వ స్నాతకోత్సవ వేడుకలను ఈ నెల 22వ తేదీన శనివారం నారాయణగూడ లోని కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జె. అచ్యుత దేవి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొపెసర్ కట్టా ముత్యంరెడ్డి, కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి. సుదర్శన్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి. వాణి మాధవిలతో కలిసి ఆమె స్నాతకోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. 2023, 2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలను ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసి ప్రోత్సహించనున్నట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థుల డిగ్రీల ప్రధానోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ హరిచందన దాసరి ఐఏఎస్, ఉస్మానియా విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.శశికాంత్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. సింధూరి, కన్వీనర్ డాక్టర్ ఎం. సుచిత్ర, కో కన్వీనర్ డాక్టర్ కె.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ప్రీమియర్ లీగ్ ఘనంగా ప్రారంభం

**వనస్థలీపురం వెలుతురు నవంబర్ 12:**
నారాయణ వనస్థలీపురం జోన్ నిర్వహిస్తున్న NPL (నారాయణ ప్రీమియర్ లీగ్) క్రీడా పోటీలు బుధవారం నాడు ఘనంగా ప్రారంభం అయినాయి. ఈ కార్యక్రమానికి LB నగర్ జోన్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని ఈ సందర్భంగా నారాయణ మేనేజ్మెంట్ కి అభినందనలు తెలియ జేశారు. నారాయణ తెలంగాణ జిఎం గోపాలరెడ్డి మాట్లుడుతూ గెలవడం కంటే కూడా పాల్గొనడం చాలా ముఖ్యమని తెలిపారు... పనస్థలిపురం జోన్ AGM రవీంద్ర బాబు తమజోన్లో వున్న ఫలక్నామా ప్రిన్సిపాల్ నౌషిన్ ఫాతిమా, మీర్పేట్ ప్రిన్సిపాల్ బాజ్జీ, జల్పల్లి ప్రిన్సిపాల్ రవికుమార్,





కొత్తపేట్ ప్రిన్సిపాల్ మాధవి, వనస్థలిపురం ప్రిన్సిపాల్స్ భూపనేస్వరి, నాగరాణి, హయత్ నగర్ ప్రిన్సిపాల్స్ లావణ్య. మానస లతో పాటు, ఆ బ్రాంచెస్ అకడమిక్ జోన్స్, వైస్ ప్రిన్సిపాల్స్, A.O, PETలని మరియు RP సురేష్, R&D Heads , Coordinators , సాఫ్ట్ స్కిల్స్ జోజి రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ముఖ్య అతిధి అయిన శ్రీకృష్ణయ్య గాడ్ ఎల్బీనగర్ ఏసిపి , క్రీడాజ్యోతిని వెలిగించి, బెలూన్స్ ని గాలిలోకి వదలడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల మార్చ్ పాస్ట్ మరియు "సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులని అలరించాయి.





## నూతన ఎస్ఐని సన్మానించిన జేపల్లి గ్రామపంచాయతీ నాయకులు

**వెలుతురు, చారకొండ నవంబర్ 12 :**



చారకొండ మండలం నూతన ఎస్ఐగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన పి.వీరబాబును జేపల్లి గ్రామపంచాయతీ చెందిన ప లువురు నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ... మండ లంలో శాంతి భద్రతల పర్యవేక్షణ తో పాటు జాతీయ రహదారిపై ప్రమాదాలు తగ్గించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇందుకు ప్రజ లు, వివిధ పార్టీల నాయకులు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ నృపాల్ నా యక్, మాజీవార్డు సభ్యులు వెలి జాల వెంకటేష్, ఆర్టీసీ డ్రైవర్ మల్లెపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఎల్.హెచ్.పిఎస్ నాయకులు



**వెలుతురు, చారకొండ నవంబర్ 12 :**

చారకొండ మండలం నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.వీరబాబును లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పిఎస్) మండల కమిటీ ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో LHPS చారకొండ మండ ల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## పోలంపల్లి లో బండి సంజయ్ సైకిల్ ల పంపిణి



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 12:**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్వం కోల్పోయిన ఓ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ ఆర్థిక సాయం.

**మునుగోడు వెలుతురు నవంబర్ 12:**



మునుగోడు మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డునుపడ్డ చెక్క లింగరాజు, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. బుధవారం అట్టి రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంట్లో సామాగ్రి అగ్నికి ఆవుతయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారికి ఆర్థిక సాయం అందజేయడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి గారికి గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పంతంగి పద్మ స్వామి, ముంత యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్, నాయకులు అందుగుల భాస్కర్, జాజుల శంకర్, అందుగుల శ్రీను, పగిళ్ల సైదులు, ముంత హేమంత్, జినుకుంట్ల ముత్యాలు, అందుగుల నరసింహ, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత మీరన్ కుమార్, అందుగుల పరమేష్, జాజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన

**- అనుముల ప్రాజెక్టు సిడిపిఓ**

**తిరుమలగిరి(సాగర్) వెలుతురు న్యూస్, నవంబర్ 12:**

తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో K.U.V.B లో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో అనుముల ప్రాజెక్టు సిడిపిఓ మేడం ఎ.సి.డి.ప.ఓ మేడం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలకు హైజిన్ హ్యాండ్ వాష్ పరిశు



భ్రత,రక్తహీనత, బాల్యవివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాల గురించి చిన్నతనంలో పెళ్లి చేసుకుంటే శరీర మానసిక ఎదుగుదల ఉండదు. ఎవరికైనా పెళ్లి జరుగుతుంటే 1098 ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. భృణ హత్యలు లింగ వివక్షత ఉండకూడదని ఇలాంటి సామాజిక సమస్యలు జరిగితే కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు మరియు శిశు విక్రయాలు జరగకూడదు అక్రమ రవాణా ఇలాంటి సమస్యలు ముఖ్యంగా బాల్యవివాహాలు జరిగితే సహకరించిన అందరూ శిక్షార్హులవుతారు అని సి.డి.పి.ఓ శాంతి మేడం హెచ్చరించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలైన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు కస్తూరిబా స్కూల్ పరిధిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.వో శాంతి మేడం ఏ. సి.డి.పి.ఓ సువర్ణ మేడం సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ,కే.జీ.వీ.బి టీచర్స్, ఎస్.ఓ మేడం కవిత తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు సోమయ్యకు కన్నీటి వీడ్కోలు

**- ఆర్థికసాయం అందజేసిన జూపల్లి భాస్కర్ రావు, గోలి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్మ సత్యం తదితరులు...**

**వెలుతురు, చారకొండ నవంబర్ 12 :**

వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎల్ఐసి ఏజెంట్, సీనియర్ జర్నలిస్టు మల్లెపాకుల సోమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం లింగారెడ్డిపల్లి గ్రామంలో అశ్రున యనాల మధ్య ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. దహన సంస్కారాలకు పలు గ్రామాల ప్రజలతో పాటు పలువురు నాయకులు జర్నలిస్టులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. దహనసంస్కారాలకు తండోపతండాలుగా తరలివచ్చిన జనం శోకసంద్రంలో మునిగిపోయారు.దఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీని వాసరెడ్డి, వెల్దండ సింగల్ విండో చై ర్మన్ జూపల్లి భాస్కర్ రావు, కల్వ కుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం పలువురు ప్రముఖులు భౌతి కకాయాన్ని సందర్శించి నివాళుల ర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ



సందర్భంగా జూపల్లి భాస్కర్ రావు రూ.25వేలు, గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10వేలు, ఎడ్మ సత్యం రూ. 5 వేల ఆర్థిక సహాయాని సోమయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య కుటుంబాన్నీ బిఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ఉమ్మడి ఎంపిటిసి నృపాల్ నాయక్,



జేపల్లి మాజీ వార్డు స భ్యులు వెలిజాల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్, చారకొండ మం డల్ మాజీ కో ఆప్షన్ షేక్ సలీమ్, పొతేప ల్లి కొండల్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జగపతి, జంగిలి ఆనంద్, సిరాజ్, ప్రశాం త్, చారకొండ, వెల్దండ మండలాల వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి

**- యంవి రమణ కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**నిజామాబాదు వెలుతురు నవంబర్ 12:**

బుధవారం రోజున తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా 3వ మహాసభలు తాళ్ల కొత్తపేట గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి పెద్ది వెంకట్రాములు అధ్యక్షత వహించగా... రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.1957 వరంగల్ లో ఏర్పడ్డ మన సంఘం అనేక సమస్యల పోరాటాలు చేసి గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేసుకుంటూ వచ్చింది . చెట్లు పెంచుకోవడానికి 560 జీవో గాని, ఎక్స్గ్రేషియా సాధించుకోవడం కానీ, ప్రస్తుత చెట్ల మీదకెళ్ళి పడుతున్న వారి సంఖ్యని నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం గాని పొందటంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్నాము అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా కార్మికుల పింఛను 2000 నుంచి 4 వేలకు పెంచుతామన్నారు అదీ జరగలేదు. ఎక్స్గ్రేషియా 5 లక్షల నుంచి 10 లక్షలు అన్నారు అదేమీ జరగలేదు. అలాగే



వింతగా నిజాంబాద్ జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీల వాళ్ళు గీత కార్మికులు వృత్తిదారుల పైన దాడులకు, దౌర్జన్యాలకు బహిష్కరణకు, దిగుతున్నారు. ఎన్నో కుల, బీసీ సంఘాలు అంటారు. ఏ సంఘం స్పందించలేదు. కల్లుగీత కార్మిక సంఘం పెద్ది వెంకట్రాములు ఆధ్వర్యంలో పోరాటం చేసింది. నిస్వార్థ పోరాటం చేసింది ఫలితంగా జిల్లా ప్రధాన జడ్జి కూడా ఆ గ్రామంలో అవగాహన సదస్సు పెట్టినారు. ఇది తెలంగాణ కలుగీత కార్మిక సంఘం నిజాంబాద్ జిల్లా కమిటీ సాధించిన విజయం అని రమణగారు ఒక్కానించారు. అలాగే భవిష్యత్తులో సమస్యలన్నీ పరిష్కారం చేసుకోవాలంటే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘమే దానికి ప్రధాన మూలాధారం తప్ప మిగతా వారి సంఘాలు గీత కార్మికులు



గీత వృత్తిని రక్షించే పరిస్థితులు లేవు అని అన్నారు. అలాగే పోరాడి సాధించుకున్న కాటమయ్యకిట్లు పొందిన వారందరికీ మోపెడ్స్ ఇవ్వాలని సభ తీర్మానం చేసింది. భవిష్యత్తులో పోరాటానికి అందరు సిద్ధం కావాలనీ ఈనెల 28, 29, 30 తారీఖులలో సూర్యాపేటలో జరిగే నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా నాయకులు కోయడ నరసింహులు, శేఖర్ గౌడ్ , శ్రీరామ్ గౌడ్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు , ఐద్వ జిల్లా కార్యదర్శి సుజాత, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి బృందం సిర్పలింగం, నర్సారెడ్డి, నర్సింగ్, సతీష్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 14వ తేదీ వరకు లోటస్ టెంపుల్ లో పుష్కర వార్షికోత్సవాలు

**యాదాద్రి వెలుతురు నవంబర్ 12:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీ మణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లోటస్ టెంపుల్ లో రేపటి నుండి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు పుష్కర వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు లోటస్ టెంపుల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య,కార్యవర్గ సభ్యులు తెలిపారు...మూడు రోజుల పాటు ఉదయం ఉదయం,సాయంత్రం ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు...12 వ తేదీన ఉదయం 8 గంటలకు ఋత్విగ్వరణము, అంకురారోపణ,అఖండ దీపస్థాపన, ధ్వజారోహణ, సకల దేవతా ఆవాహన, కలశస్థాపన, నవచండీ పారాయణములు, మూల మంత్ర జపములు,మధ్యాహ్నం 12 గంటలకు యాగశాల ప్రవేశం,కుండ సంస్కారము,అగ్ని ప్రతిష్ఠ,స్థాపిత దేవతాహావనము,సాయంత్రం 6 గంటలకు ప్రదోషపూజ, అవధారయలు,తీర్థ ప్రసాద వితరణ...13 వ తేదీ ఉదయం



ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హెూమములు,మూల మంత్ర హెూమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు,ఉదయం 10 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హెూమము,11 గంటలకు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ,ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం,శత ఘటాభిషేకము, ఉదయం 10 గంటలకు రుద్రహెూమము, చండీ సప్త శతీ హావనము, మహాబలి నివేదన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, ధ్వజావరోహణము, ఋత్విక్ సన్మానం,మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్టు వెల్లడించారు..లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు..పుష్కర వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను ఆహ్వానించినట్టు తెలియజేశారు..పాలకృత్తి సుధాకర గౌతమ శర్మ,గౌరీభట్ల శంకరశర్మ వేదిక నిర్వహణ చేయనట్టు తెలియజేశారు...అమ్మ వారి సేవలో గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహ రావు,అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మిడి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు ఉండనున్నటు తెలిపారు..

# లోటస్ టెంపుల్ లో ఘనంగా ప్రారంభమైన పుష్కర వార్షికోత్సవాలు

**యాదాద్రి వెలుతురు నవంబర్ 12:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లోటస్ టెంపుల్ లో బుధవారం అంగరంగ వైభవంగా పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి..14 వ తేదీ వరకు పుష్కర వార్షికోత్సవాలు జరగనున్నాయి... మొదటి రోజు ఉదయం 8 గంటలకు ఋత్విగ్వరణము, అంకురారోపణ, అఖండ దీపస్థాపన, ధ్వజారోహణ,సకల దేవతా ఆవాహన, కలశస్థాపన, నవచండీ పారాయణములు, మూల మంత్ర జపములు, మధ్యాహ్నం 12 గంటలకు యాగశాల ప్రవేశం, కుండ సంస్కారము,అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవతాహావనము పూజలతో పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు... సాయంత్రం 6 గంటలకు ప్రదోషపూజ,అవధారయలు,తీర్థ ప్రసాద వితరణ చేశారు.వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా ఆలయంలో పూజలు నిర్వహించారు.. భక్తి గీతాలపనాలు, భజనలు చేశారు...13



వ తేదీ ఉదయం ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హెూమములు,మూల మంత్ర హెూమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు,ఉదయం 10 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హెూమము,11 గంటలకు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ,ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం,శత ఘటాభిషేకము, ఉదయం 10 గంటలకు రుద్రహెూమము, చండీ సప్త శతీ హావనము,మహాబలి నివేదన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, ధ్వజావరోహణము, ఋత్విక్ సన్మానం,మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నారు..లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.....పూజల్లో లోటస్ టెంపుల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మిడి శ్రీనివాస్, తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి, రావూరి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొని పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు...పెద్ద ఎత్తున్న భక్తులు తరలివచ్చారు...

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

**మునుగోడు వెలుతురు నవంబర్ 12:**

కొరటికల్ రైతు వేదిక నందు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కొరటికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ మరియు పతంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ భాను చందర్ గారు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. దీనికీ





ప్రభుత్వం తరుపున సబ్సిడీ వస్తుంది. డ్రిప్ పరికరాలు sc, st రైతులకు 100%, బీసీ రైతులకు 90%, మరియు oc రైతులకు 80% రాయితీ వస్తుంది,రైతులు ఆయిల్ ఫామ్ పంట వేసిన తర్వాత అంతర పంటల సాగు మరియు ఎరువుల నిమిత్తం ఎకరాకు 4,200/- రూపాయలను 4 సంవత్సరాల పాటు ఇస్తుంది. ఆయిల్ పామ్ సాగు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 30 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు.200 రూపాయలు విలువ గల మొక్కలను కేవలం 20/- లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను రైతులకు ప్రభుత్వం ఇస్తుంది మరియు మార్కెట్ సమస్య కూడా లేదు ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుంది అని తెలిపారు. కాబట్టి ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని ఈ కార్యక్రమంలో కొరటికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్, పతాంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ భాను చందర్, పాక్స్ డైరెక్టర్ కుతాటి లక్ష్మయ్య, మానిటరింగ్ అధికారి టీ. రేణుక, సీఈఓ పి.సుఖేందర్ , పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...**



**కూకట్ పల్లి నవంబర్ 12 వెలుతురు:**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతు బజార్ సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ డంపింగ్ యార్డ్ చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డును మరమ్మత్తులు చేసి వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**కూకట్ పల్లి నవంబర్ 12 వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం నుండి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు రూ. 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి సర్విస్ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలబెడుతామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పన కు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఈ ఈ గోవర్ధన్ , ఏ ఈ నిఖిల్, నాయకులు సంజీవ రెడ్డి , నాయినేనీ చంద్రకాంత్ రావు, కావూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతులకు వెంటనే చెల్లించాలి

**- మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్**



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 12 :**
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెండు పంటలు పండించిన వారికి 500 బోనస్ చెల్లించలేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం రవి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# డి సి సి బి బ్యాంక్‌ను సందర్శించిన శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థినులు





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డి సి సి బి) ను రాజేంద్రనగర్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థినులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బ్యాంకులో జరిగే వివిధ లావాదేవీలు, ఖాతాల నిర్వహణ, రైతులకు అందించే క్రాఫ్ట్ లోన్స్, యాంత్రికరణ పథకాలు, స్వర్ణానిధి వంటి ప్రత్యేక పథకాలపై వివరంగా అవగాహన పొందారు. విద్యార్థినులు గత మూడు నెలలుగా క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న పంటలతో సంబంధం కలిగిన రుణ విధానాలు, వాటి ఉపయోగాలు, రుణాల వసూళ్ల విధానం గురించి ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్ విద్యార్థినులకు స్వర్ణానిధి పథకం యొక్క ప్రయోజనాలు మరియు రైతులు పొందే లబ్ధులను వివరించారు. ఫీల్డ్ ఆఫీసర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తే ప్రభుత్వం అందించే రాయితీ పథకాలు, సబ్సిడీలు, మరియు ప్రత్యేక ఆర్థిక సాయం పొందవచ్చని తెలిపారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ దీపక్ కుమార్ మరియు ఉద్యాన కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థినులు వ్యవసాయరంగంలో బ్యాంకుల పాత్ర, రైతు సంక్షేమ పథకాల ప్రాధాన్యతపై విలువైన అనుభవాన్ని పొందారు.

# హైదరాబాదులో జరిగే మాలల రణభేరి సభను జయప్రదం చేయాలి



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 12 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ ఈనెల 23న హైదరాబాద్ లో మాలల రణభేరి సభను జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మల్లేశం అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు తలారి దేవరాజ్, భీమ్ ఆర్మీ అధ్యక్షుడు అనుముల తుకారాం, భీం సేన, మొగులయ్య, ప్రసాద్, నారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం జరిగిందని, అందుకోసం హైదరాబాదులో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరుగుతుందని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. విద్యార్థులకు రిజర్వేషన్లతో పాటు, సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేశారన్నారు. కుటుంబాలలో విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కల్పించినందుకై సరియైన ఎంపరికల్ డేటా తీసుకొని వెనుకబాటు గురైన వారిని న్యాయం చేయాలని సుప్రీంకోర్టులో సూచిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సూచనలను పాటించకుండా ప్రస్తుతం జనాభా లెక్కలు సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా జస్టిస్ షమీం అక్తర్ అడవిడిగా ఇచ్చిన నివేదిక ప్రకారం కులాల వారిగా ఎస్సీలకు మూడు గ్రూపులుగా విభజించి మాలలకు అన్యాయం చేశారన్నారు. మాలలకు న్యాయం జరిగే వరకూ నిరంత పోరాటం జరుగుతుందని ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాలలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

# శివపార్వతుల లగ్గానికి సర్వం సిద్ధం భక్తులు తరలి రారండి








**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 12 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించనున్న కార్తీకదీపోత్సవం, శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ మలమంచి మోహన్ జోషి మాట్లాడుతూ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైం దని పరమ పవిత్రమైన ఈ మాసంలో మహిళలు దీపారాధన చేయడం వల్ల సకల శుభాలు కలుగుతా యన్నారు. గురువారం సాయంత్రం 6:00 నుండి నిర్వహించే శివపార్వతుల కళ్యాణం కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోలాశంకరుడి, షిరిడి సాయినాథుడి ఆశీస్సులు పొందాలని చెప్పారు..

# మెదక్‌లో జరగనున్న సీఐటీయూ రాష్ట్ర మహాసభల విజయానికి విరాళాల సేకరణ

**- విరివిగా విరాళాలు అందించి మహాసభలను విజయవంతం చేయండి...**

**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభలు డిసెంబర్ 7 నుంచి 9 వరకు మెదక్ పట్టణంలో జరగనున్నాయి. ఈ మహాసభల విజయవంతానికి సీఐటీయూ జహీరాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ సీఐటీయూ ఎల్లప్పుడూ కార్మికుల, ఉద్యోగుల, ప్రజానీక సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు. రాబోయే రాష్ట్ర మహాసభల్లో గత కార్యాచరణలను సమీక్షించి, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించే అవకాశం లభిస్తుందని చెప్పారు. కార్మిక ఉద్యమాలను మరింత బలోపేతం చేయడం, కార్మిక హక్కులను కాపాడడం, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లడం ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని మహిపాల్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కార్మికుడు, ప్రజా ప్రతినిధి, మద్దతుదారులు విరివిగా విరాళాలు అందించి మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరేష్, బాలరాజ్, నారాయణ, కిరణ్, శ్రీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**

**- మిల్లర్లు 24 గంటల లోపు ధాన్యం అన్లోడింగ్ చేసుకోవాలి**

**- అధికారులు ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉండేలా చూడాలి**



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 12:**
ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. బుధవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా కొల్చారంలోని సత్యసాయి రైస్ మిల్లు సందర్శించి ఈ సీజన్ కు సంబంధించి మిల్లుకు చేరిన ధాన్యం నిలువలు, ధాన్యం అన్లోడింగ్ చేసే విధానాన్ని పరిశీలించా రు.



అనంతరం తగిన సంఖ్యలో హమాలీలను నియమించుకొని 24 గంటల్లోపు ధాన్యం లారీలను అన్లోడింగ్ చేసుకుని తిరిగి పంపించాలన్నారు. అనంతరం వరిగుంతం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్వయంగా ధాన్యంలోని తేమశాతాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 21 వేల 277 మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. అధికారులు అందుబాటులో ఉండి లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి వారికి సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, ఏవో శ్వేతా కుమారి, మిల్లు యజమాని శ్రీనివాస్ గుప్తా, పి ఎ సి ఎస్ సిఈ ఓ రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు





**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 12:**
కార్తీక మాసం సందర్భంగా రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి సూచన మేరకు కొల్చారం బస్టాండు సమీపంలో గల హనుమాన్ ఆలయంలో బుధవారం హనుమంతునికి 365 లీటర్ల పాలతో ప్రత్యేక అభిషేకం, చంద్రన్న లేపనం తమలపాకుల అర్చన వడల మాలాధారణ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పురోహితులు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మాధవానంద సరస్వతి హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు అధికారులు గైడ్‌లైన్స్ విడుదల చేశారు. కన్వీనర్ కోటాలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోని వారు సైతం స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తామన్నారు. కాలేజ్ లింక్ ద్వారా స్పాట్ రిజిస్ట్రేషన్లను 17వ తేదీ వరకు చేసుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ల కేటాయింపును 18న విడుదల చేస్తామని, 19వ తేదీ మధ్యాహ్నం పన్నెండుగంటల్లోపు సంబంధిత కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.

## ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఆవిష్కరణ

**- లయన్స్ క్లబ్ 320-డి గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు చేతుల మీదుగా విడుదల**






**తుఫ్రాన్ వెలుతురు నవంబర్ 12:**
స్టూడెంట్స్ సపోర్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ హెచ్. నిర్మల్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో, శంకర్ నారాయణ స్వీయ రూపకల్పనలో రూపొందించిన తెలుగు-ఇంగ్లీష్ డిక్షనరీని బుధవారం సాయంత్రం లయన్స్ భవన్ లో ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ 320-డి గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ డిక్షనరీ ఎంతో ఉపయోగకరంగా ఉండి, వారి ఇంగ్లీష్ అభ్యాసంలో సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సమర్పణ సౌజన్యంతో ఈ విలువైన డిక్షనరీని కేవలం ?50 రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ నాగరాజు, లయన్ రామ్ మనోహర్ సౌభాగ్య, లయన్ హెచ్. నిర్మల్ కుమార్ జైన్, లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్., లయన్ సి.ఆర్. సరస్వతి, లయన్ అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఫెరోజ్ అలీ.....!






**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి చెందిన సయ్యద్ ఫిరోజ్ అలీ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని సంస్థ నేషనల్ చైర్మన్ పురం ప్రదీప్ కుమార్ లయన్ మరియు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బి. సిద్ధార్థ అధికారికంగా ప్రకటిస్తూ, గుర్తింపు కార్డును సయ్యద్ ఫిరోజ్ అలీకి అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఫిరోజ్ అలీ మాట్లాడుతూ...తాను మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం స్థాపన దిశగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అణగారిన వర్గాల సమస్యలను గుర్తించి, వారికి న్యాయం చేకూర్చే దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయికి విస్తరించి, ప్రతి పౌరుడిలో హక్కుల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల హక్కులు ఉల్లంఘనకు గురైన ప్రతీసారి సంస్థ ముందుండి స్పందిస్తుందని స్పష్టం చేశారు.

## తమది పేదల ప్రభుత్వం.. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం..

ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**
నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన పక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేశ్ తెలిపారు.

# నల్లగొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద హెూటల్ వింటేజ్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ వెలుతురు నవంబర్ 12:**
ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి సదుపాయాలతో హైదరాబాద్ పెద్ద పెద్ద జిల్లాల స్థాయిలో ఉండే మెరుగైన సదుపాయాలతో హెూటల్ వింటే ప్రారంభించడం సంతోషకరం... హెూటల్ నిర్వాహకులు ఫాజిల్, ఆదిల్ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి... హెూటల్ ఏర్పాటు చేయడమే కాదు ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని మంచి శుభ్రత, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు... హెూటల్ ప్రాంగణం ముందుగాల చార్మినార్ నమూనా ఎంతగానో ఆకట్టుకుంటుందని అదేవిధంగా ఈ హెూటల్లో ఫ్యామిలీకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మంచి రూములు పార్టీ చేసుకోవడం కోసం ఏర్పాటు చేయడం మంచి అభిప్రాయం అని కొనియాడారు... ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, సమద్, అజిజుద్దీన్ బషీర్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలు,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయి

- రైతుల ఇబ్బందులు, ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి ,పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలి
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలి
- మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలి
- తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలి
- అధికారులు, రైస్ మిల్లర్ల సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి






**నల్లగొండ వెలుతురు నవంబర్ 12:**
అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి ,పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలు,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ,అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని ,సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను,ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు టపాలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు,మిల్లులలో నైట్ షిఫ్టు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ,రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు. పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ,రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నామని, పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని ,అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఢిల్లీ పేలుళ్లపై ముమ్మర దర్యాప్తు

ఢిల్లీ పేలుళ్ల ఘటన తరువాత అతడూ కనిపించకుండా పోవడంతో దర్యాప్తు సంస్థలు అప్రమత్తమయ్యాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, శ్రీనగర్‌లోని ఎస్ఎమ్‌హెచ్ఎస్ ఆసుపత్రిలో డా. హసన్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. అయితే, హర్యానాలోని ఫరీదాబాద్ కేంద్రంగా పన్నిన ఉగ్ర కుట్రతో డా. హసన్‌కు కూడా సంబంధం ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న కొందరు డాక్టర్లు ఈ ఉగ్రకుట్రకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డా. హసన్ కూడా అదృశ్యం కావడంతో దర్యాప్తు ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ఇక ఉగ్ర కుట్ర కేసులో తాము పూర్తిగా సహకరిస్తున్నట్టు అల్ ఫలాహ్ యూనివర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ పేలుళ్లకు వాడిన కారును డా. ఉమర్ ఉన్ నబీ నడిపినట్టు ఇప్పటికే తేలింది. ఈ పేలుడులో అతడు కూడా మృతి చెందాడు. అయితే, అతడి పేరిట మరో కారు కూడా రిజిస్టర్ అయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల కోసం ఈ కారును కూడా వాడినట్టు అనుమానాలు ఉన్నాయి. నకిలీ అడ్రస్‌తో 2017లో ఈ కారు రిజిస్ట్రేషన్ జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల వెనుక డాక్టర్ల నెట్‌వర్క్ ఉందని ఇప్పటికే బయటపడింది. ఈ నెట్‌వర్క్‌లో 9 లేదా 10 మంది ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నాయి.ఎర్రకోట పేలుడు ఘటన తర్వాత హరియాణాలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్సిటీ వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ విద్యాసంస్థకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నిసార్ ఉల్ హసన్ కనిపించకుండా పోయాడు. గతంలో అతడిపై ఉగ్ర ఆరోపణలు ఉండటం గమనార్హం. దిల్లీ పేలుడు తర్వాత అల్-ఫలాహ్ యూనివర్సిటీలో దర్యాప్తు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలువురిని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విద్యాసంస్థలో నిసార్ పనిచేస్తున్నట్లు గుర్తించారని తెలుస్తోంది. 2023లో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పుడు అతడు కశ్మీర్‌లోని ఎస్ఎంహెచ్ఎస్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేవాడు. ఉగ్రముఠాలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఉద్యోగం నుంచి తీసేశారు. భద్రతకు సంబంధించిన కేసుల్లో శాఖాపరమైన విచారణ లేకుండానే సదరు ఉద్యోగిని విధుల నుంచి తప్పించేందుకు ప్రభుత్వానికి వీలు ఉంటుంది. ఆ తర్వాత అతడికి యూనివర్సిటీలో మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎర్రకోట పేలుడు తర్వాత అతడు కనిపించకుండా పోయాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అతడి జాడ కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయం చుట్టూ వినిపిస్తోన్న కథనాల వేళ ఆ విద్యాసంస్థ స్పందించింది. 'మా సంస్థలో విద్యనభ్యసించి, పట్టభద్రులైన వారు భారత్, విదేశాల్లో ప్రముఖ ఆసుపత్రులు, సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న దురదృష్టకర పరిణామాలు మమ్మల్ని బాధించాయి. వాటిని మేం ఖండిస్తున్నాం. యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొన్ని ఆన్‌లైన్ సంస్థలు నిరాధార కథనాలు వ్యాప్తి చేయడంపై ఆందోళన చెందుతున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొంది.

## డిజిపిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

**- కెటిఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**
**- ఐపిఎస్ అధికారుల సంఘం ప్రకటన**



**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం వార్నింగ్ ఇచ్చింది. ఆఉఖకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని హెచ్చరించింది. ఒక మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో కేటీఆర్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంది. దీనికి సంబంధించి ఐపీఎస్ అధికారుల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిపి శివధర్ రెడ్డి ఇంకా, మొత్తం రాష్ట్ర పోలీసు వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని సంఘం ఆరోపించింది. పోలీస్ వ్యవస్థ పై నిజమైన అభ్యంతరాలు ఉంటే, వాటిని బహిరంగంగా దూషించడం కాకుండా చట్టబద్ధంగా లేవనెత్తాలని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించి, పోలీసుల నిష్పాక్షికత, వృత్తి గౌరవాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నాం.. అంటూ ప్రకటన విడుదల చేసింది. ఉఖ రాష్ట్ర పోలీసు వ్యవస్థకు అధిపతి అని, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు సరైనవి కావని పోలీస్ అధికారుల సంఘం తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం సర్వీసులో ఉన్న అధికారులపై నిరాధార ఆరోపణలు చేయడం సరైంది కాదని, తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ చట్టబద్ధంగా పనిచేస్తున్నారని సంఘం తన ప్రకటనలో వెల్లడించింది. రాజ్యాంగ సంస్థలు, సీనియర్ ప్రభుత్వ అధికారుల గౌరవాన్ని ఎల్లప్పుడూ కాపాడాలని సూచించింది.

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

**- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు**

**- ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి**

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**
ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఢిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, ఢిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీసులు




**గజ్వేల్,నవంబర్12( వెలుతురు):**
అక్కా, చెల్లెళ్ల మధ్య ఆస్తి తగాదాల విషయంలో బాధితురాలి నుంచి లంచం తీసుకున్న ఎస్సై, కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని ములుగు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ విజయ్‌కుమార్ , అతడి డ్రైవర్, కానిస్టేబుల్ రాజు మంగళవారం రాత్రి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంటి నుంచి అక్కను ఖాళీ చేయించాలని చె÷-లలెలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు లంచం డిమాండ్ చేసి పట్టుబడ్డారు. ఇద్దరిని హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి , దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వంలోని ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు గాని, వాట్సప్ నంబర్ 9440446106 అనే నంబర్ ద్వారాగా , తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్, ట్విటర్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నేడు ఉమ్మడి జిల్లలో ప్రైవేట్ విద్యాసంస్థల బంద్

**హనుమకొండ,నవంబర్12( వెలుతురు):**
విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల భౌతిక దాడికి నిరసనగా గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు వపిలుపునిచ్చింది. గురువారం వరంగల్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల బంద్ పాటించాలని వారు పేర్కొన్నారు. పీడీఎస్‌యూ నాయకులు చందాల కోసం వెళ్లి స్కూల్ యాజమాన్యంపై దాడి చేయడం సీసీ కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులపై హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, స్కూల్ యాజమాన్యంపై భౌతిక దాడికి నిరసనగా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు, విద్యార్థి సంఘాలు చందాల దందా నుంచి విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎగ్జిట్ పోల్ ఫలితాలతో బిజెపిలో హుషారు

**- సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అవుతున్న కాషాయపార్టీ**

**- 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం**

**పాట్నా,నవంబర్12( వెలుతురు):**
హోరాహోరిగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 14న విడుదల కానున్నాయి. చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి. దీంతో భాజపా శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఫలితాల రోజు భారీఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం. ఫలితాల రోజు మేమంతా హోలీ, దసరా, దీపావళి, ఈద్ పండగలు చేసుకుంటాం. ఎందుకంటే.. ఓటర్లు ఎన్డీయే కూటమి అభివృద్ధికి జైకొట్టారని ఓ భాజపా నేత తెలిపారు. గెలుపు సంబరాల్లో భాగంగా ప్రజలకు పంచేందుకుగానూ తమ పార్టీ ఇప్పటికే 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు వెల్లడించారు. పట్నాలోని ఓ లడ్డూ తయారీదారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 14 ఉదయానికి డెలివరీ చేస్తామని చెప్పారు. బిహార్‌లో ఈ నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించారు. 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా దాదాపు 66.91 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం పోలింగ్ ముగిసిన అనంతరం వివిధ సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా మళ్లీ ఎన్డీయేనే అధికారాన్ని చేజిక్కించుకోబోతోందన్న అంచనాలను వెల్లడించాయి. అయితే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ వీటిని తోసిపుచ్చారు. భాజపా అధిష్ఠానం ఆదేశాల మేరకు సర్వే సంస్థలు నడుచుకున్నాయని ఆరోపించారు. గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,నవంబర్12( వెలుతురు):**
విజయవాడలో భారీగా గంజాయి పట్టివేసారు. కానూరు వద్ద డీఆర్ఐ అధికారులు భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఏపీ ఈగల్ బృందంతో కలిసి నిర్వహించిన దాడిలో 249 కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులు గంజాయిని యూపీకి తరలించేందుకు సిద్ధమవుతుండగా అధికారులు దాడి చేశారు. కీలక నిందితుడు సహా నలుగురి అరెస్టు చేశారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు. గంజాయిని ఒడిశా నుంచి విజయవాడకు తీసుకొచ్చిన నిందితులు.. కానూరు వద్ద నిల్వ ఉంచారు. పక్కా సమాచారంతో దాడి చేసిన అధికారులు.. అక్కడున్న గంజాయిని యూపీకి చెందిన వాహనంలో ఎక్కిస్తుండగా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.49.76లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

# పర్యాటక ప్రదేశాలను దత్తత తీసుకోండి

**- సీఎస్ఆర్ సమ్మిట్‌లో కార్పొరేట్ సంస్థలకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు**

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 12:**
పర్యాటకం కేవలం ఆదాయ వనరు మాత్రమే కాదని.. వారసత్వం, ప్రాచీన సంస్కృతిని మన ముందు ఆవిష్కరిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శిల్పకళావేదికలో సోమవారం నిర్వహించిన దక్షిణ భారత అతి పెద్ద సీఎస్ఆర్ సమ్మిట్ రెండో ఎడిషన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. %జుఎజూశీషవతీఅఅస్త్ర







జష్ఘుఅస్త్రవ, దీబఅశ్రీఎఅఅస్త్ర ఃశీఏశీతీతీశీష% అనే అంశం ఈ సమ్మిట్‌కు సరైన ఆత్మగా నిలిచిందని పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు మన రాష్ట్రానికి వస్తున్నారు. మన సంప్రదాయాలు, పండుగలు, హస్తకళలు, వంటకాలు ప్రపంచవ్యాప్తంగా పేరుపొందాయి. పర్యాటకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. స్థానిక కళాకారులు, నేయకారులు, చిన్న వ్యాపారులు ఉపాధి పొందుతున్నారు అని చెప్పారు. కార్పొరేట్ విజయాన్ని సామాజిక ప్రగతితో కలిపే వారధి సీఎస్ఆర్. వారసత్వ కట్టడాల సంరక్షణ, యువత నైపుణ్యాభివృద్ధి, సంప్రదాయ కళల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఇది కీలకంగా నిలుస్తుంది అని వివరించారు. అన్ని సంస్థలు ఒక్కో పర్యాటక ప్రదేశాన్ని దత్తత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇది కేవలం ఆర్థిక సహకారం కాదు. బాధ్యతతో కూడిన భాగస్వామ్యం. ప్రభుత్వం కూడా దత్తత తీసుకున్న సంస్థలకు తగిన గుర్తింపు ఇస్తుంది అని చెప్పారు. ఈ సమ్మిట్‌లో 300కు పైగా కార్పొరేట్ సంస్థలు, 100 ఎన్‌జీఓలు పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీ వినిల్ రెడ్డి నాయకత్వాన్ని ఆయన అభినందించారు. అలాగే 'బచ్పన్ బచావో' సంస్థను కమ్యూనిటీ పార్ట్‌నర్‌గా ఎంపిక చేసినందుకు ప్రశంసించారు.




# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ నగర శాఖ కార్యవర్గ సమావేశం లో ఏకగ్రీవ తీర్మానాలు...

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 12:**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ నగర శాఖ కార్యవర్గ సమావేశం బుధవారం రోజున హైదరాబాద్ చింతల్ బస్తి లోనీ భూగర్భ జలవనరుల శాఖ, నిర్వహించారు. ఈ సమావేశాన్ని హైదరాబాద్ నగర శాఖ సంఘం అధ్యకుడు గండూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శెట్టిపల్లి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రత్యేక అతిధులు టీజిఓ రాష్ట్ర అధ్యకుడు ఏలూరి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించి , అజెండా అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.

1. గత 14 సంవత్సరాలుగా అటు టీజీవో కేంద్ర సంఘం లోను మరియు హైదరాబాద్ నగర శాఖకు అధ్యక్షులుగా విశిష్ట సేవలందిస్తున్న ప్రస్తుత అధ్యక్షులు గండూరి వెంకటేశ్వర్లు ని టీజీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి పదవికి తీసుకోవాల్సిందిగా ఏకగ్రీవ తీర్మానించడమైనది ఒక వెళ ఏకగవానికి వీలుకాని పక్షంలో ఎన్నికలలో పాల్గొనడానికి ఏకగ్రీవంగా అనుమతి నిస్తూ తీర్మానించినైనది
2. ప్రస్తుతం నగర శాఖలో ఖాళీగా ఉన్న కోశాధికారి పదవిని భీమ్ సింగ్ కి, జాయింట్ సెక్రటరీ పదవిని వెంకట రమణ కి మరియు మరొక జాయింట్ సెక్రెటరీ పదవిని వెంకటేశ్వర్ కి, అదే విదంగా నరసింహ చారి ని ఈసీ మెంబర్ నుండి జాయింట్ ఎంటర్ గా పదోన్నతి కల్పించడంతో పాటు వెంకట నర్సయ్య ని కూడా కార్యావర్గంలోకి తీసుకోవడానికి ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.
3. హైదరాబాద్ నగర శాఖ కార్యవర్గం 2026 వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండరీ డైరీల ప్రిపరేషన్ పనిని మొదలు పెట్ట వలసిందిగా తీర్మానిస్తూ నగర శాఖ సభ్యలందరూ అడ్వర్టైజ్మెంట్ తప్పని సరిగా 'ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.




4. 2025 సర్వ సభ్యత్వం నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయాలనీ ఏకగ్రీవంగా తీర్మానించబడింది.
5. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ నగర శాఖ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్"ను అధికారికంగా స్థాపించేందుకు అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను తక్షణమే ప్రారంభించాలని ఈ సమావేశం తీర్మానించబడింది.

పై తీర్మానాలు కార్యవర్గ కమిటి సభ్యులచే ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ , నగర శాఖ కార్యవర్గ సభ్యులు: బాబు భేరి, సబిత, భీమసింగ్, మహేష్, లావణ్య, స్వరూప, యశోద. పద్మలత, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ప్రభాకర్, సముజ్వల, యాదగిరి, శ్రీనివాస్, ప్రసన్న, లలిత, అంజూం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

**- దర్యాప్తు సంస్థల అనుమానం**

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేదని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండల తో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి. మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్గానిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్



ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా దాడిలో మసూద్ అజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, ఆతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు చనిపిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజర్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు. కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయీద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశం

**- ఎర్రకోట్ పేలుళ్లపై చర్చకు తిరస్కరణ**

**న్యూఢిల్లీ,నవంబర్12( వెలుతురు):**
ఎర్రకోట సమీపంలో పేలుడు అంశం బుధవారంనాడిక్కడ జరిగిన హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు చైర్‌పర్సన్ నిరాకరించారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, ఢిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన అంశాన్ని లేవనెత్తేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు ప్రయత్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేసారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ చైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారు. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారంనాడు సమావేశమైం ది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్, ÷ర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డీజీలు హాజరయ్యారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు

**- 3కోట్ల ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టివేత**

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**
శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో విద్యార్థి ఆత్మహత్య

**శ్రీకాకుళం,నవంబర్12( వెలుతురు):**
జిల్లాలోని ట్రిపుల్ ఐటీలో విషాదం చోటుచేసుకుంది. ఓ విద్యార్థి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న ప్రత్తిపాటి సృజన్ (20) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. సృజన్ గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ట్రిపుల్ ఐటీ అధికారులు సృజన్ మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎచ్చెర్ల పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్యకుగల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

# తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

**- రెండోరోజు విచారణకు హాజరైన సుబ్బారెడ్డి**

**- ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు**



**తిరుపతి,నవంబర్12( వెలుతురు):**

తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి ఛైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి ఛైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

## కర్నూలు చేరుకున్న గవర్నర్‌కు ఘనస్వాగతం



**కర్నూలు,నవంబర్12( వెలుతురు):**

కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి బుధవారం ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీకి బయలుదేరారు..

## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**

కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్‌కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

## అటవీ అధికారులపై గ్రామస్థుల దాడి

**నల్లగొండ,నవంబర్12( వెలుతురు):**

నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేశారు. అటవీభూములు దున్నుతున్నారనే సమాచారంతో వెళ్లిన వారిపై గ్రామస్థులు దాడికి తెగించారు. గువ్వలగుట్ట వద్ద అటవీశాఖకు చెందిన భూములను గ్రామస్థులు దున్నుకుంటున్నారనే సమాచారంతో అధికారులు బుధవారం సాయంత్రం అక్కడికి వెళ్లారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. అటవీ అధికారులు, సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గ్రామస్థుల దాడిలో ఆరుగురు అటవీ సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

**- లెంపులు వేసుకున్న కొండా సురేఖ**

**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**



ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

# ఆచార్య కొలకలూరి ఇనాక్ కి గురజాడ పురస్కారం

**- 30న ప్రదానం చేయనున్నట్లు కమిటీ నేతల వెల్లడి**



**విజయనగరం,నవంబర్12( వెలుతురు):**

ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మిగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయి లో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంద్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ ఛైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**- కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు**

**- తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు**




**అన్నమయ్య,నవంబర్12( వెలుతురు):**

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷-లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించండానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట

**- అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు**



**న్యూఢిల్లీ,నవంబర్12 ( వెలుతురు):**

ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ' మా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోడీకి, భారతదేశంలో ధైర్యవంతులైన ప్రజలకు.. నేను, ఇజ్రాయిల్ ప్రజలు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద సమయంలో ఇజ్రాయిల్ మీతో బలంగా నిలుస్తుంది' అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భారత్, ఇజ్రాయిల్ పురాతనమైన నాగరికతలు అయినప్పటికీ, అవి ఒకే రకమైన కఠిన పరీక్ష అయిన ఉగ్రవాదంతో బాధపడుతున్నాయి, రెండు దేశాలు ఉగ్రవాదానికి ఎప్పటికీ లొంగిపోవని నెతన్యాహూ అన్నారు. భారత్, ఇజ్రాయిల్ శాశ్వత సత్యాలపై నిలబడే పురాతన నాగరికతలు, దాడులు మన నగరాలను తాకవచ్చు కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేవు, మన దేశాలు వెలుగులు మన శత్రువుల చీకటిని అధిగమిస్తాయి అని ఆయన అన్నారు. ఈ దాడిలో పాకిస్తాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ మాత్రమే కాకుండా గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కూడా దాడులు చేయాలని ఈ ఉగ్ర డాక్టర్లు ఎ÷-లాన్ చేశారు. ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భావిస్తున్నారు. ఇప్పటికే మరో ముగ్గురు డాక్టర్లు షహీన్ సయీద్, ముజ్మిల్ షకీల్ గనాలే, అదీల్ రాథర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. నెతన్యాహుకు ముందు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ కూడా భారత్ దేశానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్‌లో చనిపోయిన అమాయక బాధిత కుటుంబాలకు ఇజ్రాయిల్ తరుపున సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ కూడా ఈ దాడిని 'హృదయ విదారకమైంది'గా అభివర్ణించారు.

# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

**- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు**

**- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష**



**హైదరాబాద్,నవంబర్12( వెలుతురు):**

కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి



ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్‌స్టలెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్‌స్టలెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.




# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిల్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.



# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

## ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ

శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు. యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించు అని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున ఇటీవల తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.









# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథ', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.




# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!



# సుమ తనయుడి కొత్త సినిమా.. 'మౌగ్లీ' టీజర్ విడుదల

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025' . ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.



# వేములవాడలో దర్శనాలు నిలిపివేత

**- ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు**



**వేములవాడ,నవంబర్12( వెలుతురు):**
ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

**- సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి**



**సంగారెడ్డి,నవంబర్12( వెలుతురు):**
ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతు న్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

**- జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం**

**సూర్యాపేట, నవంబర్12( వెలుతురు):**
ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷-గ్గ్÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**సంగారెడ్డి నవంబర్12( వెలుతురు):**
సదాశివపేట పట్టణ బైపాస్ రోడ్డు పై కారు ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమం గా వుంది. మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బొంబాయి నుండి హైదరాబాద్ వస్తుంది. గుర్తు తెలియని ముందు వాహనాన్ని కారు ఢీకొట్టినట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

**- 25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం**

**- బిఆర్ఎస్ రేత కెటిఆర్ ఖేల్ ఖతం అన్న వివేక్**



**మంచిర్యాల,నవంబర్12( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్ల, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75? మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ. 80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్? తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ. 2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.



# పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ కేసు

**తెలంగాణ,నవంబర్12( వెలుతురు):**
హైదరాబాద్ మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా యూసఫ్ గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసులు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్ పై కేసు నమోదయింది. ట్రేస్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.

# తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

**- కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఇవో**

**- ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు**

**- మాజీమంత్రి దేవినేని విమర్శలు**



**అమరావతి,నవంబర్12( వెలుతురు):**
వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ ్÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com